క్లుప్తంగా

నేటి నుంచి దుర్గాదేవి యాత్ర



దుర్గాదేవి విగ్రహం

జి.సిగడాం: మధుపాం గ్రామంలోని దుర్గాదేవి ఉత్సవాలు బుధవారం నుంచి ప్రారంభం కానున్నాయి. ప్రతి ఏటా ముక్కనుమ రోజున ఈ ఉత్సవాలు ప్రారంభించి మూడు రోజుల పాటు నిర్వహిస్తామని కమిటీ సభ్యులు మంగళవారం తెలిపారు. సుదూర ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులకు అసౌకర్యం కలగకుండా ప్రత్యేక వసతులు ఏర్పాటు చేశామని నిర్వాహకులు తెలిపారు. వినోద, సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేశామని పేర్కొన్నారు. ప్రతి ఏటా వేలాది మంది భక్తులు తరలివచ్చి అమ్మవారికి ముడుపులు, మొక్కులు తీర్చుకుంటారని తెలిపారు. వినోద కార్యక్రమాలు ఏర్పాటు చేశామన్నారు.

అయోధ్య రాముని అక్షింతలు పంపిణీ



అక్షింతలను పంపిణీ చేస్తున్న దృశ్యం

గార: అంపోలు పంచాయతీలో మంగళవారం అయోధ్య రాములోరి అక్షింతలను పంపిణీ చేశారు. ముందుగా ఊరేగింపుగా అక్షింతలను రామ మందిరం వద్ద తీసుకువచ్చారు. జై శ్రీరామ్, జై హనుమాన్ అంటూ ఇంటింటికీ వెళ్లి అందజేశారు. కార్యక్రమంలో యువత, రామభక్తులు పాల్గొన్నారు.

శక్తిపథ ఆంజనేయునికి పూజలు



పూజలందుకున్న స్వామివారు

శ్రీకాకుళం కల్చరల్: గుజరాతీపేటలోని జగన్నాథస్వామి ఆలయంలో కొలువైన శక్తిపథ ఆంజనేయస్వామికి కనుమ, మంగళవారం సందర్భంగా ప్రత్యేక పూజలు చేశారు. పెంటవంశానికి చెందిన అర్చకులు స్వామివారికి అలంకరణ చేశారు.

పూజలందుకున్న వినాయకుడు



ప్రత్యేక అలంకరణలో వినాయకుడు

శ్రీకాకుళం కల్చరల్: పీఎస్‌కాలనీలోని సిద్ధిబుద్ధి సహిత వరసిద్ధి వినాయకునికి సంక్రాంతి సందర్భంగా ప్రత్యేక పూజలు జరిగాయి. ఆలయ ధర్మకర్త పి.జగన్మోహనరావు ఆధ్వర్యంలో స్వామివారికి అభిషేకాలు నిర్వహించారు. అలాగే ఆలయ ఆవరణలో ఉన్న పలు దేవతా మూర్తులకు కూడా ప్రత్యేక పూజలుజరిగాయి.

భక్తితో ఏకాహం భజన



భజన చేస్తున్న భక్త బృందం

శ్రీకాకుళం కల్చరల్: హయాతీనగరంలోని రామమందిరంలో సంక్రాంతి సందర్భంగా ఏకాహం భజన కార్యక్రమం సోమవారం జరిగింది. కిల్లాన ఫాల్గుణరావు ఆధ్వర్యంలో ఆదివారం నుంచి సోమవారం ఉదయం వరకు 24 గంటల భజన కాలక్షేపం చేశారు.

సరదాల సంక్రాంతి

పెద్ద పండుగ.. జనానికి పేద్ద సంతోషాన్ని మిగిల్చింది. ఆదివారం భోగిని ఆనందంగా నిర్వహించగా.. సోమవారం సంక్రాంతిని, మంగళవారం కనుమను ఉత్సాహంగా చేసుకున్నారు. నూతన వస్త్రాలను సమర్పించి పెద్దలకు మొక్కులు చెల్లించుకున్నారు. సంహపక్తి భోజనాలతో సంప్రదాయాన్ని కొనసాగించారు. రంగవల్లికలతో వీధులన్నీ కొత్త రూపాన్ని సంతరించుకున్నాయి. బతుకుతెరువు కోసం దూరప్రాంతాల్లో ఉంటున్నవారు పండుగ పుణ్యమాని స్వగ్రామాలకు రావడంతో కళకళలాడాయి. గంగిరెద్దుల ఆటలు, కోలాటం, సాంస్కృతిక కార్యక్రమాలతో ఊళ్లన్నీ కొత్తశోభను సంతరించుకున్నాయి. చాలామంది తమ కుటుంబీకుల జ్ఞాపకార్థం వస్త్ర, అన్నదానాలు, ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు. కనుమ సందర్భంగా చికెన్, మటన్ దుకాణాలు కొనుగోలుదారులతో కిటకిటలాడాయి. అలాగే రైతులు తమ పశువులను చెరువుల్లో శుభ్రం చేసి వాటిని రంగులతో అలంకరించి ప్రత్యేక పూజలు చేశారు. చిన్నారులు, యువతీ, యువకులు కొత్త దుస్తులను ధరించి.. గాలిపటాలు ఎగురవేస్తూ ఆనందంగా గడిపారు. పలు గ్రామాల్లో జాతరలు నిర్వహించారు.

– సాక్షి నెట్‌వర్క్



ఎచ్చెర్ల క్యాంపస్: పూడివలసలో సంగీత కచేరీ



ఎచ్చెర్ల క్యాంపస్: పొన్నాడలో ముగ్గుల పోటీల విజేతలకు బహుమతులు అందజేస్తున్న నిర్వాహకులు



ఎచ్చెర్ల క్యాంపస్: పొన్నాడలో ముగ్గుల పోటీలు



జి.సిగడాం: మండల కేంద్రంలో రంగనాథస్వామి యాత్రలో పాల్గొన్న భక్తులు



రణస్థలం: భద్రమహంకాళి అమ్మవారిని దర్శించుకుంటున్న ఎమ్మెల్యే గొర్లె కిరణ్ కుమార్



రణస్థలం: భద్రమహంకాళి అమ్మవారిని దర్శించుకుంటున్న రణస్థలం ఎంపీపీ పిన్నింటి రజని, వైఎస్సార్‌సీపీ నాయకుడు సాయికుమార్



రణస్థలం: జాతరకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచిన జెయింట్ వీల్



రణస్థలం: అన్నదానం చేస్తున్న సినీ హీరో అల్లు అర్జున్ అభిమానులు



జి.సిగడాం: గెద్దకంచరాంలోని పైడితల్లిమ్మవారి జాతరలో పాల్గొన్న భక్తులు



జి.సిగడాం: మెట్టవలసలోని (కొండపై) మల్లికార్జున స్వామి యాత్రకు వచ్చిన భక్తులు



జి.సిగడాం: మండల స్థాయి బ్యాడ్మింటన్ పోటీల్లో విజయం సాధించిన పెంట గ్రామ క్రీడాకారులు



రణస్థలం: జే.ఆర్.పురంలో పేదలకు వస్త్రాలు పంపిణీ చేస్తున్న ఎంపీటీసీ దేవయాని, సాయిరాం



రణస్థలం: బంటుపల్లిలో సంక్రాంతి భోనాలు తీసుకువెళ్తున్న గ్రామస్తులు



రణస్థలం: క్రికెట్ విజేతలకు బహుమతులు అందజేస్తున్న ఎస్సై రాజేష్



శ్రీకాకుళం కల్చరల్: కోదండరామాలయంలో గోపూజా కార్యక్రమం



శ్రీకాకుళం కల్చరల్: నారాయణ తిరుమలలో గోమాతకు పూజలు చేస్తూ..



శ్రీకాకుళం కల్చరల్: పాతశ్రీకాకుళం వేంకటేశ్వర స్వామి ఆలయంలో గోపూజలు



శ్రీకాకుళం కల్చరల్: పాతశ్రీకాకుళం సంతోషి మాత ఆలయంలో గోవులకు పూజలు చేస్తున్న భక్తులు



శ్రీకాకుళం కల్చరల్: ఫన్ గేమ్‌లో ఉత్సాహంగా పాల్గొన్న చిన్నారులు



శ్రీకాకుళం కల్చరల్:లెమన్ అండ్ స్పూన్ గేమ్‌లో పాల్గొన్న చిన్నారులు



శ్రీకాకుళం కల్చరల్: గాలిపటాలు ఎగురు వేస్తున్న దృశ్యం

వైభవంగా కనుమ ఉత్సవం



ఊరేగింపునకు సిద్ధమైన శ్రీదేవి, భూదేవి సమేత గోవిందరాజస్వామి,



ఆలయంలో లక్ష్మణ సమేత సీతారామచంద్రులు

గార: శ్రీకూర్మం పంచాయతీ తండ్యాలపేట అభయవరద వీరాంజనేయస్వామి ఆలయంలో వైభవంగా కనుమ ఉత్సవం జరిగింది. మంగళవారం ఉదయం నుంచి ఆంజనేయునికి విశేష పూజలను అర్చకులు గోపినంబాళ వెంకట కూర్మరాజాచార్యులు నిర్వహించారు. పంచామృతాభిషేకం అనంతరం భక్తులకు దర్శనాలకు అనుమతించారు. సాయంత్రం శ్రీకూర్మనాథాలయం నుంచి స్వామి ఉత్సవమూర్తులైన శ్రీదేవి, భూదేవి సమేత గోవిందరాజస్వామి, లక్ష్మణ సమేత సీతారామచంద్రులను రెండు పల్లకిలో ఊరేగింపుగా అర్చకులు వేద మంత్రాలు, మంత్రోచ్చారణల మధ్య తీసుకువచ్చారు. సుమారు మూడు కిలోమీటర్ల మేర సాగిన తిరువీధిలో అధిక సంఖ్యలో భక్తులు పాల్ జై శ్రీరామ్, జై హనుమాన్ అంటూ భక్తులు ఉచ్చరించారు.

భక్తుల కొంగుబంగారం..

భగవంతుడు అన్న వాక్యానికి నిదర్శనంగా ఈ కనుమ ఉత్సవం నిర్వహిస్తుంటారు. కూర్మనాథాలయం నుంచి పల్లకీలు వెళ్లినప్పుడు తేలికగా, తిరుగు ప్రయాణంలో ఉత్సవాలు భారంగా ఉంటాయని పల్లకీ మోసేవాళ్లు చెప్పారు. భక్తుల నుంచి దూరమవుతున్నందున శ్రీకూర్మనాథుని ఉత్సవ మూర్తులు బరువెక్కుతున్నాయని వైదికులు అన్నారు. కార్యక్రమంలో శ్రీకూర్మనాథాలయ ప్రధానర్చకులు సీహెచ్ సీతారామనృసింహాచార్యులు షోడపచారపూజలు చేశారు. స్వామిమూర్తులకు ప్రత్యేక పూజలనంతరం తిరిగి ఆలయానికి తీసుకువచ్చారు. ఆలయ ఈవో జి.గురునాథం, అధిక సంఖ్యలో భక్తుల పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల ఔదార్యం



పాఠశాల అభివృద్ధికి కరపత్రాలు విడుదల చేస్తున్న పూర్వ విద్యార్థులు

మందస: మంజూష సంస్థానాన్ని పరిపాలించే రాజు శ్రీనివాసమహారాజు హయాంలో నిర్మించిన శ్రీరాజా శ్రీనివాస స్మారక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఈ ప్రాంతానికే ఐకానిక్. 130 ఏళ్ల క్రితం నిర్మించిన భవనాలు కొన్ని పునర్నించబడగా.. నాడు–నేడు పథకంలో మరిన్ని భవనాలు బాగుపడ్డాయి. కానీ, పూర్వ వైభవాన్ని చాటి చెప్పే పాఠశాల ముందు భాగంగా శిథిలావస్థకు చేరుకుంది. దీంతో పాఠశాలలో చదువుతున్న పూర్వ విద్యార్థులు బాగు చేయడానికి ముందుకు వచ్చారు. సంక్రాంతి పండుగ వేళ పూర్వ విద్యార్థులు చదువుకున్న పాఠశాలను పరిశీలించారు. పునః నిర్మించడానికి నిధులు సేకరించడానికి ప్రణాళిక సిద్ధం చేశారు. మందస హైస్కూల్ ఓల్డ్ బిల్డింగ్ రెనోవేషన్ ఫోరమ్ పేరుతో వాట్సాప్ గ్రూప్ ఏర్పాటు చేశారు. పాఠశాలలో విద్యనభ్యసించిన వేలాది మందిని సభ్యులుగా చేర్చుతూ.. సమస్యను వివరిస్తున్నారు. కరపత్రాలను ఆదివారం విడుదల చేశారు. కాగా ఉపాధ్యాయుడు కర్రి పాపారావు లక్ష రూపాయలు, ఉపాధ్యాయుడు శిస్టు సోమనాథ్, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ యువజన నాయకుడు శానాపతి కిశోర్‌కుమార్, వ్యాపారవేత్త ఇప్పిలి కేశవరావు(చిట్టి), ఉపాధ్యాయుడు ప్రభాకర్ పట్నాయక్ పదేసివేల రూపాయల చొప్పున, జల్లు కాశిబాబు రూ.25 వేలు ఇప్పటికే అందజేశారు. ఎన్నో ఏళ్లనాటి విద్యాలయాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని అమెరికాలో ఉంటున్న ప్రొఫెసర్ మోహనరావు ఆచారి అన్నారు. పాఠశాలకు పూర్వ వైభవాన్ని తీసుకురావడానికి ప్రతీ ఒక్కరూ సహకరించాలని పిలుపునిచ్చారు.

ఒకే వేదికపైకి 160 మంది కుటుంబ సభ్యులు



ఒకేచోట కలుసుకున్న 'ఉంగటి' కుటుంబీకులు

అరసవల్లి: ఉమ్మడి కుటుంబాలు అంతరిస్తున్న ప్రస్తుత రోజుల్లో కూడా కొంతమంది సంక్రాంతి సందర్భంగా తమ ప్రత్యేకతను చాటుకున్నారు. దూరప్రాంతాల్లో స్థిరపడిన చాలామంది తమ సొంత గ్రామాలకు చేరుకుని ఆటపాటలతో సందడి చేశారు. అరసవల్లిలో సంక్రాంతి పండుగ అంటే వ్యవసాయ ఆధారిత 'ఉంగటి' కుటుంబీకులదే అన్నట్లుగా జరిగింది. ఈ కుటుంబసభ్యులంతా సుమారుగా 160 మంది ఒకే దగ్గర వంటావార్పులు చేసుకుంటూ అసలైన పండుగ అంటే ఇది అని చూపించారు. తామంతా ఏటా ఇలాగే తమ తాత.. తండ్రుల కుటుంబ సభ్యులమంతా కలిసికట్టుగా సంక్రాంతిని ఆనవాయితీగా చేస్తుంటామని ఉంగటి కుటుంబ సభ్యుడు ఉంగటి పాపారావు 'సాక్షి'కి తెలిపారు. ఈ ఉత్సవాల్లో ఉంగటి పెద్దలు అసిరినాయుడు, తాత, మునలినాయుడు, రమణమూర్తిలకు చెందిన కుటుంబీకులంతా పాల్గొన్నారు.

మంత్రి ధర్మానను కలిసిన దువ్వాడ శ్రీనివాస్



మంత్రి ధర్మానను సత్కరిస్తున్న దువ్వాడ శ్రీనివాస్

టెక్కలి: రాష్ట్ర రెవెన్యూశాఖ మంత్రి ధర్మాన ప్రసాదరావును టెక్కలి నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ ఇన్‌చార్జి దువ్వాడ శ్రీనివాస్ మంగళవారం శ్రీకాకుళంలోని తన క్యాంపు కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిశారు. ఇటీవల దువ్వాడను టెక్కలి నియోజకవర్గ ఇన్‌చార్జి ప్రకటించిన నేపథ్యంలో మంత్రిని దువ్వాడ కలిశారు. ఈ సందర్భంగా మంత్రిని దుశ్శాలువతో సత్కరించారు. ధర్మానను కలిసిన వారిలో దువ్వాడ శ్రీధర్, వైకుంఠరావు, పాణిగ్రహీ, బమ్మిడి తులసీరావు, పినకాన వైకుంఠరావు, లక్ష్మీపతి, హేమాచలం ఉన్నారు.

అప్పన్నమ్మకు ప్రత్యేక పూజలు



అప్పన్నమ్మతల్లి ఆలయం వద్ద భక్తజనం



జాతీయ రహదారి వెంబడి పోలీసు బందోబస్తు



మొక్కులు తీర్చుకుంటున్న భక్తులు



మర్రిచెట్టువద్ద మొక్కులు తీర్చికుంటూ..

పెదపాడు గ్రామంలోని అప్పన్నమ్మతల్లి ఆలయంలో మంగళవారం ప్రత్యేక పూజలు జరిగాయి. భక్తులు భారీగా తరలివచ్చి మొక్కులు చెల్లించుకున్నారు. పోలీసులు బందోబస్తు నిర్వహించారు.

–శ్రీకాకుళం రూరల్

ఘనంగా గ్రంథాలయ వార్షికోత్సవం

పొందూరు: మండలంలోని రాపాక గ్రామంలో వివేకానంద గ్రంథాలయ 7వ వార్షికోత్సవం సోమవారం రాత్రి ఘనంగా నిర్వహించారు. 2023లో కొత్తగా ఉద్యోగాలు పొందిన వారికి, విద్యారంగంలో ప్రతిభను కనబర్చిన వారికి ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. వైఎస్సార్‌సీపీ నాయకులు కొంచాడ రమణమూర్తి, వండాన వెంకటరావు, కె.గిరిబాబు, బలగ శంకరభాస్కర్, వండాన పాల్గొన్నారు.